# సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ కాగడాల ర్యాలీ

- సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ కాగడాల ర్యాలీ
- గాంధీ పేరు తొలగింపుపై కేంద్రానికి హెచ్చరిక




**సికింద్రాబాద్, జనవరి 30 ( సిద్దిపేట పవర్ ) :**

గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కాగడాల ర్యాలీ నిర్వహించారు. నామలగుండు నుంచి సీతాఫలమండి మీదుగా చిలకలగూడ గాంధీ విగ్రహం వరకు ఈ ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సచిన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇన్‌చార్జ్ అదం సంతోష్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సచిన్ మాట్లాడుతూ... గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగించడం దేశ చరిత్రను, విలువలను అవమానించడమేనని విమర్శించారు. “గాంధీజీ పేరు తీసేస్తే పేదల జీవితం మారిపోతుందా? ఇది కేవలం పేరు కాదు... పేదల హక్కు, ఉపాధికి హామీ. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది” అని అన్నారు.అలాగే బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన బీబీ జీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ చట్టాలు ప్రజలకు వ్యతిరేకమని పేర్కొన్నారు.అదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకమని, పేదల హక్కులను కాలరాస్తే కాంగ్రెస్ పార్టీ రోడ్లపైకి వచ్చి పోరాడుతుందని స్పష్టం చేశారు.ర్యాలీ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ ,ఎస్టీ సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగడాల ర్యాలీ విజయవంతంగా ముగిసింది.

# పని ఒత్తిడి పెరిగి బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య

- క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నివాళులర్పించిన బ్యాంకు సిబ్బంది

**సిద్దిపేట, జనవరి 30:**




పని ఒత్తిడి తట్టుకోలేక ఖమ్మం జిల్లా లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగి వేణుగోపాల్ రావు మృతి చెందడం బాధ కరమని సిద్దిపేట తెలంగాణ గ్రామీణ బ్యాంకు అసోసియేషన్ రిజనల్ సెక్రటరీ అభినయ్ రెడ్డి, ట్రెజరర్ చంద్ర శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో అసోసియెషన్ ఆధ్వర్యంలో కాండిల్ ర్యాలీ నిర్వహించి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకు లోలోన్ విభాగం లో పని చేస్తున్న వేణుగోపాల్ రావు పని ఒత్తిడిని తట్టుకోలేక ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం తమని కలిచి వేసిందని అన్నారు. బ్యాంకు ఉద్యోగులు ఏంత ఒత్తిడిలో ఉంటున్నారో ఈ సంఘటన కండ్లకు కడుతుందాన్నారు. వేణుగోపాల్ రావు కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మెడికల్ కాలేజీలో తొలి వార్షిక పరిశోధనా సదస్సు

**సికింద్రాబాద్, జనవరి 30 ( సిద్దిపేట పవర్ ):**




గాంధీ మెడికల్ కాలేజ్ అలుమ్ని మెడికల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి వార్షిక జీఆర్ ఓడబ్ల్యూ( గాంధీ రీసర్చ్ ఓరియెంటేషన్ వర్క్ షాప్) పరిశోధనా సదస్సు ప్రారంభోత్సవం శుక్రవారం గాంధీ మెడికల్ కాలేజ్ స్వామి వివేకానంద ఆడిటోరియంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కె. రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యలో పరిశోధన కీలక పాత్ర పోషిస్తుందని, యువ వైద్యులు, విద్యార్థులు నాణ్యమైన పరిశోధనలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ వైద్య విద్యా సంచాలకులు డా. నరేంద్ర కుమార్, గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె. ఇందిర, గాంధీ మెడికల్ కాలేజ్ అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షులు డా. లింగమూర్తి, జీఎంసీ అలుమ్ని మెడికల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఖజానాదారు డా. సన్నీ డేవిస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉప ప్రిన్సిపాళ్లు డా. చంద్రశేఖర్, డా. రాజారామ్, డా. రవిశేఖర్ రావు, సీనియర్ అధ్యాపకులు, అలుమ్ని సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేదపఠనం, దీప ప్రజ్వలన, స్వాగత ప్రసంగం నిర్వహించగా, అనంతరం పలువురు వక్తలు వైద్య విద్యలో పరిశోధన సంస్కృతిని పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. యువ వైద్యులకు జీఆర్ఓడబ్ల్యూ వంటి వేదికలు ఎంతో ఉపయుక్తమని పేర్కొంటూ, ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించిన జీఎంసీఏఎంఈఎస్ ను అభినందించారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు ద్వారా వైద్య విద్యార్థులు, పీజీ విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, అకాడెమిక్ ఉత్తమత, అంతర్జాతీయ స్థాయి సహకార పరిశోధనలకు ప్రోత్సాహం లభిస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు.GROW-2026 ప్రారంభోత్సవం గాంధీ మెడికల్ కాలేజ్ పరిశోధన మరియు వైద్య విద్యలో అగ్రగామి పాత్రను మరింత బలోపేతం చేసిన ఘట్టంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# గాంధీజీకి ఘన నివాళి

**సికింద్రాబాద్, జనవరి 30 ( సిద్దిపేట పవర్):**

అహింసే ఆయుధమని, సత్యమే మార్గమని నమ్మి స్వాతంత్ర్యం సాధ్యమని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడు మహాత్మా గాంధీ అని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై.సంజీవ్ కుమార్ అన్నారు. అహింసా మార్గంలో పోరాటం చేసి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అమూల్యమైన, అపూర్వమైన పాత్ర పోషించిన జాతిపిత గాంధీజీ అని అన్నారు.గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని పాల్గొన్నారు.



# కొడకండ్ల కెనాల్ వద్ద నీటి విడుదల పట్ల హర్షం

- మంత్రి "ఉత్తం"కు కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

పంట పొలాలు ఎండిపోకుండా నీటిని విడుదల చేయడం పట్ల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సాగునీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గురువారం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈఎన్సి శివ చరణ్ తేజ, సంబంధిత అధికారుల దృష్టికితేగా, శుక్రవారం కొడకండ్ల కెనాల్ వద్ద నీటి విడుదలకు ప్రభుత్వం ఆదేశాలిచ్చి వెంటనే విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని ఈ సందర్భంగా నర్సారెడ్డి స్పష్టం చేశారు. అయితే రబీ సాగు పూర్తయ్యే వరకు నీటిని వృధా చేయకుండా పంట పొలాలకు మాత్రమే వినియోగించుకోవాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.



# మేడారం మహా జాతరలో ఎమ్మెల్యే శ్రీగణేష్

- అమ్మవార్లను దర్శించుకొని మొక్కలు చెల్లింపు

**సికింద్రాబాద్,జనవరి 30 ( సిద్దిపేట పవర్ ):**



మేడారం మహా జాతర సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల వద్ద కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా పూజారులు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని , బెల్లం సమర్పించి,మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవార్లను ప్రార్థించారు.

# వార్డు అభివృద్ధి కొరకు కృషి చేస్తా

**చేర్యాల, జనవరి 30 (సిద్దిపేట పవర్)**



చేర్యాల 7 వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మెరుగు లక్ష్మణ్ గౌడ్ శుక్రవారం రోజున నామినేషన్ దాఖలు చేశారు..ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పల్లా కి కృతజ్ఞతలు తెలిపారు..అదే విధంగా వార్డులో ఉన్న అన్నీ సమస్యలకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు, వార్డు లోని ఓటర్లందరూ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు..కార్యక్రమంలో బద్దిపడిగే కృష్ణారెడ్డి, నాగిళ్ల తిరుపతిరెడ్డి, వెలికట్టే శివకుమార్, కోతి దాస్, అరిగే కనకయ్య, తాండ్ర ఆంజనేయులు, ఎర్రోళ్ల.యాదగిరి, నితీష్.., తదితరులు పాల్గొన్నారు

# సనత్ నగర్ లో గాంధీ వర్ధంతి

**సికింద్రాబాద్, జనవరి 30 ( సిద్దిపేట పవర్):**

సనత్ నగర్ డివిజన్‌లో శ్రీ శివాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.బి. రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ వర్ధంతి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర యువ నాయకులు మర్రి పురురవ రెడ్డి పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, నేటి యువత i గాంధీజీ చూపిన మార్గంలో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.బి. రవికుమార్, చిక్క వినయ్, శ్రీకాంత్ గుప్తా, రవి రాజ్ , మహేష్, శివకుమార్, హనుమంతరావు, బుచ్చిలింగం, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్

**చేర్యాల, జనవరి 30 (సిద్దిపేట పవర్)**

వొకేషనల్ హెల్త్ కేర్ ఇండస్ట్రియల్ విజిట్లో భాగంగా మద్దూరు మోడల్ స్కూల్ విద్యార్థులు సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్ విమల థామస్ ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాలలోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య విద్య విధానం మరియు భవిష్యత్తు అవకాశాలపై అవగాహన పెంచుకున్నారు. ఈ పర్యటన విద్యార్థులకు వైద్య సేవలను ప్రత్యక్షంగా చూసే గొప్ప అవకాశం కల్పించింది.




# కెసిఆర్ పై దొంగ కేసులు పెడితే రేవంత్ రెడ్డి నీ దొంగ డ్రామాలకు భయపడే ప్రసక్తే లేదు

- కెసిఆర్ అంటే తెలంగాణ ఆత్మ గౌరవం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

కెసిఆర్ పై దొంగ కేసులు పెట్టి రేవంత్ రెడ్డి దొంగ డ్రామాలకు భయపడేది లేదనీ మాజీ కోఅప్షన్ సభ్యులు సయ్యద్ ఇక్బాల్ అన్నారు.జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకారులు సమావేశం లో మాట్లాడుతూ దొంగ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 420 దొంగ హామీలను ఇవ్వడం చేతకాక కేసీఆర్ పై టిఆర్ఎస్ నాయకులపై ఫోన్ టాపింగ్ అనే ఏదో ఒక దొంగ కేసు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడుతున్న డ్రామాలు ముఖ్యమంత్రి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపి పాలనపై దృష్టి పెట్టండి రైతులకు ఇస్తానన్న రైతు బంధు ఎకరాకు 15000 ఇవ్వండి వృద్ధులకు మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వృత్తులకు ఆసరా పెంచారు 4000 ఇస్తా అంటివి దానికి దిక్కులేదు 18 సంవత్స రాలు నిండిన ఆడపడుచులకు నెలకు 2,500 ఇస్తానంటివి అవి లేవు కనీసం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లక్ష రూపాయలు తో పాటు తులం బంగారం అంటివి కదా సార్ లక్ష రూపాయలకే దిక్కులేదు పెళ్లి అయి పిల్లలు పుట్టిన తర్వాత మీ ప్రభుత్వం వారికి లక్ష రూపాయలే చెక్కులు ఇస్తున్నారు.రైతులకు వ్యవసాయానికి సరిపడా యూరియా సప్లై చేయడానికి మీ ప్రభుత్వానికి చేతకావడం లేదు రైతులు రోడ్డుపై యూరియా గురించి ధర్నాలు చేసి రాస్తారోకాలు చేస్తే పాస్ బుక్కులు లైన్లో పెట్టి పొద్దు నుండి సాయంత్రం వరకు నిలబడితే ఒక బస్తా ఇచ్చినారు ఇది మీ ప్రభుత్వం మీరు చేసే ఘనకార్యం మీ విఫల ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి ప్రజల దృష్టిని మళ్లించి మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి మీరు కెసిఆర్ గారికి




నోటీసులు ఇస్తున్నారు మీ నోటీసులకు భయపడే వ్యక్తి కెసిఆర్ కాదు కేసీఆర్ ఒక పులి ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు జాగ్రత్త.